యువత క్రీడల్లో రాణించాలి

- బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

మంథని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బ్యాటింగ్ చేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న పుట్ట మధూకర్

మంథని సీయోను ప్రార్థనా మందిరంలో మాట్లాడుతున్న పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 19: యువత క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బోయినిపేటకు చెందిన ఆకుల భవానీశంకర్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ క్రీడా కారులను పరిచయం చేసుకుని, బ్యాటింగ్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత వ్యసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత క్రీడలతో పాటు నచ్చిన రంగంలో రాణించి ఉన్న ఊరికి.. కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసి, శారీరక ధారుడ్యానికి ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తగరం శంకర్‌లాల్, కాయితి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, కార్యకర్తలు, బోయినిపేట వాసులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి

మహిళలను గౌరవించినప్పుడే దేశం బాగుపడుతుందని.. మానవ మనుగడ రక్షకులు మహిళలేనని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పేర్కొన్నారు. పట్టణంలోని పవర్‌హౌస్ కాలనీలోని సీయోను ప్రార్థనా మందిరంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా, ఫెలోషిప్ ఆఫ్ ఎవంజలికల్ చర్చెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 43వ క్రైస్తవ స్త్రీల వార్షికోత్సవ మహా సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం మొత్తం భారత మాత పేరుపైనే నడుస్తోందని, స్త్రీలను గౌరవిస్తూ ముందుకు సాగే సంస్కృతి మనదేనన్నారు. స్త్రీలలోనే ఆధ్యాత్మికత, భక్తి భావం ఎక్కువగా ఉంటుందని, దేవుడితో అనుసంధానం ఉన్న మనుషుల్లో స్త్రీలే ఎక్కువగా ఉంటారని చెప్పారు. ఇలాంటి సభలు ఆధ్యాత్మికత పటిష్టతకు మరింత ఉపయోగపడుతాయన్నారు. ఆడవాళ్లను గౌరవిస్తే మనల్ని సమాజం గౌరవిస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చెప్పారు. యుగోస్లేవియాలో పుట్టిన మదర్‌థెరీస్సాను మన దేశంలో ఇంకా పూజిస్తూనే ఉన్నారన్నారు. అన్ని కులాలు, మతాలను గౌరవించాలని తెలిపారు. కార్యక్రమలో ఉపదేశకులు విజయ ఆగస్టిన్, మంజుల-సుధాకర్, స్త్రీ సమాజం నాయకురాలు ఎంకే హేమలత, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు అంకరి పద్మజా కుమార్, ఎఫ్ఈసీ ప్రధాన కార్యదర్శి డేవిడ్, కోశాధికారి వల్లూరి ప్రభాకర్, డైరెక్టర్లు రిచర్డ్ థామస్, పాల్సన్ రాజు, ఎంకే జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం

మాజీ జడ్పీటీసీ గుర్రాల మల్లేశంతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

సుల్తానాబాద్, అక్టోబర్ 19 : పార్టీలో గుర్తింపు లేదని అధైర్యపడవద్దని, కష్టపడే వారందరికీ పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్‌కు సభకు వచ్చిన కేటీఆర్ పార్టీకి దూరంగా ఉంటున్న మలిదశ తొలి ఉద్యమకారుడు గుర్రాల మల్లేశానికి స్వయంగా ఫోన్ చేసి పిలిపించుకుని మాట్లాడారు. అసంతృప్తికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యమ సమయంలో పోలీస్ లాఠీ చార్జీలు, జైల్‌భరో, రాస్తారోకో లాంటి నిరసనల్లో చురుగ్గా పాల్గొన్న తనకు పార్టీలో సరైన గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేయగా భవిష్యత్తులో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఇక్కడ మంత్రి గంగుల కమలాకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కరీంనగర్ మేయర్ వై సునీల్‌రావు ఉన్నారు.

యోగా పోటీల్లో తేజస్వినికి సిల్వర్ మెడల్

వేదికపై సాధించిన మెడల్‌తో తేజస్విని

జ్యోతినగర్, అక్టోబర్ 19: ఎన్టీపీసీలోని సెయింట్క్లేర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎం తేజస్విని యోగాసన రాష్ట్రస్థాయి పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించింది. తెలంగాణ యోగా సంఘం, కరీంనగర్ జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మానేరు సెంట్రల్ హైస్కూల్‌లో బుధవారం జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో తేజస్విని 12-14 ఏండ్ల విభాగంలో అత్యంత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం గెలుపొంది మెడల్ సాధించింది. తేజస్విని మెడల్ సాధించిడంపై యోగా కోచ్, తోటి యోగా క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

కోల్‌సిటీ, అక్టోబర్ 19: రామగుండం 25వ డివిజన్ పరిధిలోని శారదా నగర్‌లో రోడ్డును ఆక్రమించి కొందరు అక్రమంగా నిర్మిస్తున్న గోడను గురువారం నగర పాలక సంస్థ అధికారులు అడ్డుకున్నారు. శారదానగర్‌లోని అపార్ట్‌మెంట్ పక్కన 30 పీట్ల రోడ్డు స్థలాన్ని కొందరు ఆక్రమించి ప్రహరీ నిర్మిస్తున్నారని అపార్ట్‌మెంట్ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నగర పాలక పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు వెళ్లి విచారణ చేపట్టారు. అక్రమ నిర్మాణం అని తేలడంతో పట్టణ ప్రణాళికా విభాగం అధికారి తిరుపతమ్మ ఆధ్వర్యంలో సిబ్బంది స్తంభాలను తొలగించి పనులను నిలిపివేశారు. ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విచారణ జరుపుతున్న పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు

వైన్ షాప్ దహనం

మంథని, అక్టోబర్ 19: పట్టణంలోని ఆర్ఆర్ వైన్ షాపు దహనం కావడంతో షాపులో పని చేసే వెంకటరమణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున షాపు నుంచి మంటలు వస్తున్నట్లు కిరణ్ అనే వ్యక్తి ఫోన్ ద్వారా సమాచారమివ్వగా వెంటనే వెళ్లి చూశామన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు షాపులోని పర్మిట్ రూం వెనుక ఉన్న సీసీ కెమెరాను తొలగించడంతో పాటు కిటికీలో నుంచి నిప్పుపెట్టిన అట్టముక్కలను లోపలికి వేసి షాపును దగ్ధం చేశారన్నారు. దాదాపు రూ.6లక్షల నష్టం వాటిల్లిందన్నారు.

సాయి సేవాసమితి వార్షికోత్సవం

జ్యోతినగర్, అక్టోబర్ 19: ఎన్టీపీసీలోని సాయి సేవాసమితి వార్షికోత్సవ వేడుకలు గురువారం సాయి సామాజిక భవన్‌లో ఘనంగా జరిగాయి. ఎన్టీపీసీ మెయింటెన్సీ జీఎం అలోక్‌చంద్ర ఠాగూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేయగా సాయి సేవాసమితి సభ్యులు వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం జీఎం సేవా సమితి సభ్యులకు నూతన యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా సాయి సేవాసమితి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ ఎన్టీపీసీ ఏజీఎం బిజోయ్‌కుమార్ సిక్దర్, అధికారుల సంఘం నాయకులు సోమ్లా భూక్యా, సాయి సేవాసమితి వ్యవస్థాపకుడు రాందాసు, అధ్యక్షుడు పీ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పీ నరేందర్, కేఎస్ఎన్ రాజు, నర్సయ్యగౌడ్ ఉన్నారు. సాయి సేవాసమితిలో ఉన్న ఐసీటీసీ కౌన్సెలింగ్, టీబీ సెంటర్‌కు కౌన్సిలర్ నానబోయిన రవి రూ. లక్ష విరాళంగా అందజేశారు.

డీఎంకు వినతి

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 19: గోదావరిఖని ఆర్టీసీ డిపో అద్దె బస్సు డ్రైవర్స్, క్లీనర్లను సెక్యూరిటీ హెడ్‌గార్డు ఎండీ వలీ మహ్మద్ వేధింపులకు గురిచేస్తున్నాడని మాదిగ జనచైతన్య సమితి అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రమేశ్ గురువారం డిపో మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అద్దె బస్సు యజమానులకు తొత్తుగా మారి డ్రైవర్, క్లీనర్లను డిపోలోకి వెళ్లకుండా అడ్డుపడుతున్న వలీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ పరామర్శ

మంథని, అక్టోబర్ 19: పట్టణానికి చెందిన భోగరాజు వెంకటేశ్వరరాజు కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గురువారం ఆయనను మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

రామగిరి: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట శైలజ

సెంటినరీకాలనీలో..

రామగిరి, అక్టోబర్ 19: సెంటినరీకాలనీకి చెందిన అరకాల శ్రీనివాస్ అనే కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను గురువారం మంథని చైర్‌పర్సన్ పుట్ట శైలజ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆమె వెంట వైస్ ఎంపీపీ శ్రీదేవి- భాస్కర్ ఉన్నారు.

అమ్మవారికి బోనం సమర్పించిన జీఎం

వేడుకల్లో పాల్గొన్న జీఎం తదితరులు

రామగిరి, అక్టోబర్ 19: అడ్రియాల గని ఆవరణలోని శ్రీ శక్తిమాతాలయంలో అమ్మవారికి ఏపీఏ ఏరియా జీఎం వెంకటేశ్వర్లు, సతీమణి విజయలక్ష్మి ఉద్యోగుల సమక్షంలో బోనం సమర్పించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ నెల 21న ఆలయంలో హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు, అలివేణి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఇంజినీర్ సీతారామం, పీవో నాగేశ్వరరావు, వెంకటరమణ, పద్మరాజు, జనార్దన్, తిరుపతి, అధికారులు ఉన్నారు.

రత్నాపూర్‌లో సహపంక్తి భోజనాలు

రత్నాపూర్‌లోని దుర్గాదేవి విగ్రహం వద్ద పూజారి సౌమత్రి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమ -పీవీరావు రూ.10,116 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షుడు మ్యాదరవేణి కుమార్, బీఆర్ఎస్ నాయకులు ప్రశాంతరావు, కాపురబోయిన భాస్కర్, వార్డు సభ్యులు ఉడుత శంకర్, కొవ్వూరి సురేశ్, విగ్రహదాత కేశవేన శ్రీకాంత్, భవానీలు, ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, సింగారపు స్వామి, వంశీ, తిరుపతి, ఆదిత్య, ఉదయ్, తిరుపతి, సందెవేన కుమార్, చందన్, విష్ణు, వంశీ, శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్ తదితరులున్నారు.

నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 19 : గోదావరిఖని 8వ కాలనీకి చెందిన కీసరి రామక్క అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేయడానికి ముందుకొచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రాజమౌళి, లింగమూర్తికి సమాచారమివ్వగా ఐ టెక్నీషియన్ ఎస్‌కే ఆరిఫ్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంకుకు తరలించారు. స్వచ్ఛంద సంస్థప్రతినిధులు రాములు, రాజమౌళి, శంకరయ్య, లింగమూర్తి దాత కుటుంబ సభ్యులు కీసరి శంకరయ్య, అరుణ, నిర్మల, లింగంపల్లి, రాజమౌళి, పద్మ, శారద, ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, భీష్మాచారి, రాజమౌళి, వాసు, లయన్స్ సభ్యులు రామకష్ణ, శంకర్‌ను అభినందించారు.